షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF PEN RK
సంపుటి : 3 సంచిక : 125
మంగళవారం 12 మే 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## రామాయపట్నం పోర్టుకు రైలు మార్గాన్ని కలపండి

**కేంద్రమంత్రికి ఎంపీ లావు విజ్ఞప్తి**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 11)

పిడుగురాళ్ల జంక్షన్‌ను రామాయపట్నం పోర్టుకు లింక్ చేస్తూ.. కొత్త రైల్వే లైన్ తీసుకురావాలని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. సోమవారం కేంద్రమంత్రిని ఆయన కలిసి ఈ విజ్ఞప్తి చేశారు. ఓడరేవుకు రైలు మార్గాన్ని కలపడం ద్వారా.. పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన పెరుగుతుందని వివరించారు. సిమెంట్, సున్నపురాయి, వ్యవసాయం, లాజిస్టిక్స్ రంగాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు.

సికింద్రాబాద్- తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్, లింగంపల్లి-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వంటి ప్రీమియం, సూపర్‌ఫాస్ట్ రైళ్లకు నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో స్టాపులు ఇవ్వాలని కోరారు. పల్నాడు నుంచి వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోజువారీ ప్రయాణికులు ప్రస్తుతం ప్రధాన నగరాలకు వేగవంతమైన రైలు కనెక్టివిటీని పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్, బెంగళూరు మధ్య విద్యార్థులు, ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు, కుటుంబాల రాకపోకలు -మిగతా 2లో

## బంగారం కొనొద్దన్న మోదీ.. పసిడి షేర్లు భారీగా పతనం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 11)

ప్రస్తుతం ప్రపంచ దేశాల్లో అస్థిరత నేపథ్యంలో బంగారం ధరలు పెరుగుతున్నాయని.. ఏడాది పాటు కొనుగోళ్లను నిలిపివేద్దామని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. పసిడి దిగుమతులు తగ్గితే.. విదేశీ మారక ద్రవ్యం పెరుగుతుందన్నారు. దీంతో సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో గోల్డ్ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. టైటాన్ కంపెనీ షేర్ 6 శాతానికి పైగా పడిపోయి రూ.4,230కి చేరింది. ఇది మునుపటి ముగింపు ధర కంటే రూ.283.40 తక్కువ కావడం గమనార్హం. దీంతోపాటు కల్యాణ్ జ్యువెలర్స్, సెంకో గోల్డ్ వంటి స్టాక్‌లు భారీగా పడిపోయాయి.

**మోదీని కలవనున్న జ్యువెలరీ అసోసియేషన్**

మోదీ ప్రకటనపై దేశంలోని బంగారు వ్యాపారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయంపై ఆయనతో చర్చించడానికి మే 12న ప్రధానమంత్రి కార్యాలయానికి వెళ్లనున్నట్లు జ్యువెలరీ అసోసియేషన్ వెల్లడించింది.

**బంగారం బిల్లే 72 బిలియన్ డాలర్లు..**

ప్రపంచంలోనే బంగారాన్ని అత్యధికంగా వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. ప్రతి ఏడాది సుమారు 700-800 టన్నుల పుత్తడిని ప్రజలు కొనుగోలు చేస్తుంటారు. కానీ దేశీయంగా కేవలం 1-2 టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ బంగారు దిగుమతులు రికార్డు స్థాయిలో 72 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరిగిన వస్తువుల ధరలు, అంతర్జాతీయ సరఫరా గొలుసులలో అనిశ్చితి వల్ల భారత్ తన విదేశీ -మిగతా 2లో

# ఇది జాతీయ టాస్క్... ప్రతి ఒక్కరూ స్వీకరించాలి

- సీఐఐ సదస్సులో చంద్రబాబు
- ప్రధాని మోదీ ఇచ్చిన 8 సూత్రాల జాతీయ మిషన్‌ను వివరించిన చంద్రబాబు
- మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ధీమా
- ప్రకృతి సేద్యం ద్వారా ఎరువుల దిగుమతి తగ్గించవచ్చని సూచన
- ఏపీలో 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్నామని వెల్లడి
- దేశం, రాష్ట్ర ప్రయోజనాలే తన అజెండా అని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 11)

దేశ స్వయం సమృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచిన 8 అంశాల జాతీయ మిషన్‌ను ప్రతిఒక్కరూ స్వీకరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగిన సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని ప్రతిపాదించిన 8 సూత్రాలను కూలంకషంగా వివరించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు బంగారం కొనుగోళ్లను కొంతకాలం వాయిదా వేయాలని ప్రధాని పిలుపునిచ్చినట్లు చంద్రబాబు గుర్తుచేశారు. ఇంధనాన్ని పొదుపుగా వాడాలని, అదే సమయంలో ప్రతి ఇల్లు, పరిశ్రమ, పొలం ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని సూచించారు. యుద్ధానంతర పరిస్థితుల వల్ల గ్యాస్ సరఫరాలో తలెత్తిన ఇబ్బందులను అధిగమించేందుకు ప్రజా రవాణా వినియోగాన్ని పెంచడం కీలకమన్నారు. దేశంలో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉన్నందున, 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానాన్ని ప్రోత్సహించాలని ప్రధాని సూచించినట్లు తెలిపారు.




## పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాడకం తగ్గించాలని మోదీ పిలుపు...

**స్పందించిన కేంద్రమంత్రులు**
**విదేశీ మారకద్రవ్యాన్ని హరించే ఖర్చులు తగ్గించుకోవాలన్న అశ్వినీ వైష్ణవ్**
**ప్రయాణాల్లో ప్రజారవాణాను వినియోగించాలన్న నితిన్ గడ్కరీ**
**ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో మోదీ ఇచ్చిన పిలుపు ఉపకరిస్తుందన్న రాజ్‌నాథ్**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 11)

అంతర్జాతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాడకాన్ని ఏడాది పాటు తగ్గించాలని, బంగారం కొనుగోళ్లకు ఏడాది పాటు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుపై కేంద్రమంత్రులు స్పందించారు. విదేశీ మారకద్రవ్యాన్ని -మిగతా 2లో

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు..

**తెలంగాణకు ఏం ఇచ్చారు? పొన్నం ప్రభాకర్**
**జనగణన ఫారమ్‌లలో లోపాలు ఉన్నాయన్న పొన్నం**



(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్,మే 11)

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, హౌస్ హోల్డ్ సర్వే ఫారమ్‌లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వే ఫారమ్‌లో కేవలం ఎస్సీ, ఎస్టీ అనే ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, -మిగతా 2లో



## చెన్నైలో స్టాలిన్ నివాసానికి వెళ్లిన సీఎం విజయ్

**తమిళనాడు సీఎం విజయ్, మాజీ సీఎం స్టాలిన్‌తో భేటీ**
**ఎమ్మెల్యేగా ప్రమాణం చేశాక స్టాలిన్ నివాసానికి వెళ్లిన సీఎం విజయ్‌ను ఆలింగనం చేసుకుని శాలువాతో సత్కరించిన స్టాలిన్**
**ఈ సమావేశంలో ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్న వైనం**

(షణ్ముఖ వెలుగు, తమిళనాడు,మే 11)

తమిళనాడు నూతన ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్.. డీఎంకే అధినేత, మాజీ సీఎం ఎంకే స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నాడు అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, ఆయన నేరుగా చెన్నైలోని స్టాలిన్ నివాసానికి వెళ్లారు.

తన నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి విజయ్‌ను స్టాలిన్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకుని, శాలువాతో సత్కరించారు. ఈ భేటీలో స్టాలిన్ కుమారుడు, మాజీ మంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు.డీఎంకే మిత్రపక్షాలైన కాంగ్రెస్, వీసీకే, సీపీఐ, సీపీఎంల మద్దతుతోనే విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. టీవీకే పార్టీకి మద్దతు ఇచ్చే విషయంలో తమ మిత్రపక్షాలకు స్టాలిన్ పూర్తి స్వేచ్ఛ కల్పించారు. ఈ నేపథ్యంలోనే, ముఖ్యమంత్రి పీఠం ఎక్కేందుకు పరోక్షంగా సహకరించిన స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకే విజయ్ ఆయనను కలిసినట్లు తెలుస్తోంది. సీఎం బాధ్యతలు చేపట్టాక విజయ్, స్టాలిన్‌ను కలవడం ఇదే తొలిసారి. ఈ భేటీ తమిళ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించింది.




## కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 11)

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. విభజన హామీల్లో పెండింగ్ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో మరిన్ని కేంద్ర సంస్థల ఏర్పాటుపై చంద్రబాబు ప్రతిపాదనలు అందించినట్లు తెలిసింది. కోఆపరేటివ్ శాఖ నుంచి మరింత సహకారంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదలలో జాప్యం లేకుండా చూడాలని కోరారు. అమరావతిలో -మిగతా 2లో

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం

**ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం కీలకమన్న నిమ్మల**
**గోదావరి, కావేరి అనుసంధానంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడి**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 11)


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ గడువుపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ప్రకటన చేశారు. పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశించిన గడువు ప్రకారం 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ప్రకటించారు. ▶2లో

## నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీకి వర్ష సూచన

**నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 11)

నైరుతి బంగాళాఖాతంలో, ఉత్తర శ్రీలంక తీరానికి సమీపంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం అదే ప్రాంతంలో కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ అల్పపీడన ప్రభావంతో



## నేడు అనంతపురం జిల్లాకు వెళ్లనున్న జగన్

**పామిడిలో ఒక వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరుకానున్న జగన్**
**అనంతరం తాడేపల్లికి బయల్దేరనున్న వైసీపీ అధినేత**
**జగన్ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్న వైసీపీ శ్రేణులు**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 11)

వైసీపీ అధినేత జగన్ నేడు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. యూరప్ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన తర్వాత ఆయన చేపడుతున్న మొదటి జిల్లా పర్యటన ఇదే కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

రేపు మధ్యాహ్నం ఆయన అనంతపురం జిల్లాలోని పామిడికి చేరుకుంటారు. ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడు చైతన్య మిత్ర, వైసీపీ నేత పామిడి వీరా కుమార్తె, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్‌పర్సన్ లిఖితల వివాహ -మిగతా 2లో

## ప్రతి వ్యక్తి తనలోని ప్రతిభను గుర్తించాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 11)

స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనలోని ప్రతిభను గుర్తించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. మన బలాలు, బలహీనతలు తెలుసుకొని సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సత్యనారాయణ, అంగన్వాడి కార్యకర్తలు మధురవాణి, గౌస్య, రాధ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగేశ్వరరావు సమక్షంలో 10 కుటుంబాలు తెలుగుదేశంలోకి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 11)

కందుకూరు నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి, ఎమ్మెల్యే పట్ల ప్రజల్లో సానుకూలత, అభిమానం రోజు రోజుకూ ఊహించని స్థాయిలో పెరుగుతున్నాయని చెప్పడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. కందుకూరు చరితను, భవితను, రూపురేఖల్ని మారుస్తూ ప్రజల ఆశీర్వాద బలంతో, ప్రతిపక్ష నేతలు సైతం అంగీకరించేలా, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి, సోమవారం ఉలవపాడు మండలం, కరేడు పంచాయితీ, కొత్తపల్లిపాలెం గ్రామానికి చెందిన 10 వైసీపీ కుటుంబాల వారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పై నమ్మకంతో ఆయనతో కలిసి ప్రయాణించాలన్న దృఢ నిశ్చయంతో స్వచ్ఛందంగా కార్యాలయానికి వచ్చారు. మత్స్యకార కుటుంబాలకు చెందిన పొన్నాడి శ్రీను, ఏడుకొండలు, బలరాం, నాగరాజు, వెంకటేశ్వర్లు, వంశీ, సుధాకర్, శ్రీను, బాలాజీ, రామ్ చరణ్, తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో పసుపు కండువాలు కప్పుకొని, తెలుగుదేశం పార్టీలో చేరారు.

## అద్దంకిలో ఖత్నకు నమోదు చేయించుకోవాలి




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 11)

అద్దంకి పట్టణంలోని ముస్లిం షాదీ ఖానా నందు ఏపీజే అబుల్ కలాం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన ముస్లిం సోదరుల పిల్లలకు ఉచిత ఖత్న(వడుగుల) కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియచేశారు. ఉదయం 7 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని వారు పేర్కొన్నారు. ఖత్న చేయించుకోదలచినవారు కమిటీ నిర్వాహకులు షేక్ అమానుల్లా, మహబూబ్ సాహెబ్, మహబూబ్ బాషా, సయ్యద్ హుస్సేన్ ల వద్ద తమ పిల్లల పేర్లను నమోదు చేయించుకోవాలని వారు సూచించారు. ఆధార్ కార్డు జిరాక్స్‌తో రావాలని తెలియజేశారు.

### మొదటి పేజీ తరువాయి

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ వాడకం తగ్గించాలని మోదీ పిలుపు...

హరించే ఖర్చులను తగ్గించుకోవాలని ప్రజలు, పరిశ్రమ వర్గాలకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ సూచించారు. అంతర్జాతీయంగా అస్థిర పరిస్థితులు నెలకొన్న తరుణంలో ప్రధాని స్పష్టమైన సందేశం ఇచ్చారని ఆయన అన్నారు. ఇరాన్, అమెరికా యుద్ధం నేపథ్యంలో శాంతి ఒప్పందం ఎప్పుడు కుదురుతుందో తెలియదని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు విదేశీ మారకద్రవ్యాన్ని హరించే ప్రతి ఖర్చును తగ్గించుకోవడం అవశ్యమని అన్నారు. విదేశీ మారకద్రవ్యాన్ని పరిరక్షించుకోవడానికి మన ప్రయత్నం చేద్దామని పిలుపునిచ్చారు. దానిని కాపాడుకోవడంతో పాటు మరింత సంపాదించాలని అన్నారు. ఈ రెండు పనులు సమాంతరంగా జరగాలని సూచించారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మోదీ పిలుపునిచ్చారని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రయాణాల్లో భాగంగా ప్రజారవాణాను వినియోగించాలని సూచించారు. ఒక్కొక్కరు ఒక్కో వాహనంలో ప్రయాణించడాన్ని నివారించాలని కోరారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడంలో, ప్రపంచ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు ఎంతో ఉపకరిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు..

మెజారిటీ జనాభా కలిగిన బీసీల ప్రస్తావనే లేకపోవడం వారిని విస్మరించడమేనని మండిపడ్డారు. బీసీల అభివృద్ధికి కులగణన అత్యవసరమని, కేంద్రం ఈ విషయంలో వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు. తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షపై స్పందించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి సవాల్ విసిరారు. గత 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులపై సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద లేదా మరెక్కడైనా సరే బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్న కేంద్రం, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ, “రాష్ట్రానికి ఏం ప్రాజెక్టులు ఇస్తారో చెప్పకుండా, బంగారం కొనొద్దు అని సలహాలు ఇవ్వడానికే మోదీ వచ్చారా?” అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా నిధుల విడుదలపై స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, అయితే బీజేపీలాగా ఓట్ల కోసం దేవుడిని వాడుకోమని స్పష్టం చేశారు.

## రామాయపట్నం పోర్టుకు రైలు మార్గాన్ని కలపండి

పెరుగుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని.. విజయవాడ–బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని కేంద్రమంత్రిని ఎంపీ కోరారు. ప్రతిపాదిత ఈ సర్వీసు ప్రయాణ సమయాన్ని తగ్గించి, రెండు ప్రాంతాల మధ్య హై-స్పీడ్ రైలు కనెక్టివిటీని మెరుగుపరుస్తుందన్నారు. తన ప్రతిపాదనలకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. అభ్యర్థనలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## ఇది జాతీయ టాస్క్... ప్రతి ఒక్కరూ స్వీకరించాలి

వీటన్నింటి ద్వారా ‘గ్రేటర్ సెల్ఫ్ రిలయన్స్’ (సంపూర్ణ స్వావలంబన) సాధించడం సాధ్యమవుతుందని, ఇందులో భాగంగా ప్రకృతి సేద్యం కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రకృతి సేద్యం వల్ల ఎరువుల దిగుమతి తగ్గి దేశం స్వయం సమృద్ధి సాధిస్తుందని అన్నారు. మొత్తమ్మీద ఇది ఒక జాతీయ టాస్క్ అని, దీన్ని అందరూ కలిసికట్టుగా సాధించాలని ఆయన కోరారు.

**మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామి**

దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ లభించారని చంద్రబాబు ప్రశంసించారు. సంస్కరణల వాది అయిన మోదీ నేతృత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నాయని, ఇది అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఒకప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచిన పశ్చిమ బెంగాల్, గత కొంతకాలంగా అభివృద్ధి ఆలోచనలే లేకుండా వెనుకబడిపోయిందని ఆయన అభిప్రాయపడ్డారు. 1990లలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశానికి ఎన్నో అవకాశాలు కల్పించాయని, టెలికాం, విద్యుత్, రహదారుల రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ఆ సంస్కరణల్లో తాను కూడా భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు.

**ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్**

ప్రధాని ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే పలు చర్యలు చేపడుతోందని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ‘ప్రోజ్యూమర్’ (ఉత్పత్తిదారు–వినియోగదారు) విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, సోలార్ రూఫ్‌టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. మైక్రో గ్రిడ్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా నష్టాలను తగ్గిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్నారని, దీని ద్వారా భూసారాన్ని పెంచుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నామని వివరించారు. ప్రతీ సవాలు ఒక అవకాశాన్ని సృష్టిస్తుందని, భారత్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరని (అన్‌స్టాపబుల్), త్వరలోనే దేశం ఒక గ్లోబల్ జెయింట్‌గా మారుతుందని చంద్రబాబు అన్నారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాలే తన అజెండా అని ఆయన స్పష్టం చేశారు.

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కలిసి ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తారని తెలిపారు. గత ఏప్రిల్ నాటికే కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తవ్వడం ప్రాజెక్టు నిర్మాణం వేగానికి సంకేతమని పేర్కొన్నారు. తొలి దశలో 41.15 మీటర్ల ఎత్తు వరకు నీటిని నిల్వ చేసేలా నిర్మాణ పనులకు పూర్తి సహకారం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరినట్టు నిమ్మల తెలిపారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే తమ లక్ష్యమని మంత్రి చెప్పారు. గోదావరి–కావేరి అనుసంధానంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడించారు. ప్రతి ఏటా గోదావరి నుంచి సుమారు 3000 టీఎంసీల వరద నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని, ఈ నీటిని మళ్లించడం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. దీనికి సంబంధించి ఒక పక్కా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జలాల పెంపు కోసం విజయనగరంలో ప్రయోగాత్మకంగా ఎంసీఏడీ మోడల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

## నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీకి వర్ష సూచన

మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడొచ్చని తెలిపారు. ఒకవైపు వర్ష సూచన ఉన్నప్పటికీ, మరోవైపు వడగాలుల ప్రభావం కూడా ఉంటుందని ప్రఖర్ జైన్ హెచ్చరించారు. ముఖ్యంగా అల్లూరి జిల్లాలోని జికె వీధి, ముంచింగిపుట్టు, పెదబయలు మండలాలతో పాటు, పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలోని చింతూరు, కూనవరం, మారేడుమిల్లి, వీఆర్ పురం, గుర్తేడు వంటి మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఇవి కాకుండా, మరికొన్ని జిల్లాల్లో ఎండ ప్రభావం యథాతథంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని ఐఎండీ చెబుతోంది.

## నేడు అనంతపురం జిల్లాకు వెళ్లనున్న జగన్

రిసెప్షన్ వేడుకకు ఆయన హాజరుకానున్నారు. గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని పామిడిలో నిర్వహించనున్న ఈ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను జగన్ ఆశీర్వదించనున్నారు.

జగన్ రాకను పురస్కరించుకుని పామిడిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పార్టీ కీలక నేతలందరూ ఈ వేడుకకు తరలివచ్చే అవకాశం ఉంది. భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన తాడేపల్లికి బయల్దేరుతారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ

పనుల పురోగతిని వివరించి నిధుల సహకారం పెంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం సహా రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులపై చర్చించారు.

## బంగారం కొనొద్దన్న మోదీ.. పసిడి షేర్లు భారీగా పతనం

మారక నిల్వలపై ఒత్తిళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఇటీవల భారతదేశ విదేశీ మారక నిల్వలు 7.794 బిలియన్ డాలర్లు తగ్గి 690.693 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఆ ప్రభావం దేశ ఆర్థికవ్యవస్థపై పడే అవకాశం ఉంది. మోదీ ఏమన్నారంటే.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. ఏడాది పాటు పండుగలు, శుభకార్యాలకు బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే విదేశీ పర్యటనలు, డెస్టినేషన్ మ్యారేజ్‌లు తగ్గించుకోవాలన్నారు. నిత్యావసరాల్లో స్వదేశీ వస్తువులే ఎక్కువగా వాడాలని.. వీలైనంతవరకు చమురు వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు.

# మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### అదృశ్య కేసుల ఛేదనలో సాంకేతికత వినియోగం,విధానాలు అనుసరించాలి

### కేసులలో విచారణ వేగవంతం చేయాలి

### నిర్ణీత సమయంలో విచారణ పూర్తిచేసి, భాదితులకు న్యాయం చేయాలి


### మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 11)


మిస్సింగ్ కేసులపై మార్కాపురం జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, పలు అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి పలు సూచనలు, సలహాలు తెలియజేసారు. మిస్సింగ్ కేసుల విచారణలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా కనిపించకుండా పోయారని ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత వ్యక్తి ఫోటో, వివరాలను అన్ని పోలీస్ స్టేషన్లకు పంపించి శీఘ్రంగా గాలింపు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా మిస్సింగ్ కేసుల ఛేదన కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేయాలన్నారు. మిస్సింగ్ కేసులను మతిస్థిమితం లేని వ్యక్తులు, చిన్నారులు, వృద్ధులు, బాలికలు, యువతులు, మహిళలు, పురుషులు వంటి విభాగాల వారీగా గుర్తించి విచారణ చేపట్టాలని పేర్కొన్నారు. అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా కనుగొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. మిస్సింగ్ కేసుల్లో ప్రారంభ దశలోనే వేగంగా దర్యాప్తు చేపడితే బాధితులను త్వరగా గుర్తించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కావున మిస్సింగ్ కేసుల్లో అలసత్వం వహించవద్దని అధికారులను జిల్లా ఎస్పీ హెచ్చరించారు. వివిధ దశల్లో పెండింగ్ ఉన్న కేసుల గురించి అధికారులను ఆరా తీశారు. ఆయా కేసుల దర్యాప్తు, పురోగతి, ముద్దాయిల అరెస్ట్, చార్జిషీటు దాఖలు చేసే విషయాలలో అధికారులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కేసులలో దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసి నిర్ణిత వ్యవధిలో కోర్ట్ లో చార్జిషీట్ లను దాఖలు చేసి, నిందితులకు శిక్ష పడే విధంగా, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రమాద ప్రాంతాల్లో ఇంకా హెచ్చరిక బోర్డులు, కుంభాకార దర్పణాలు, స్పీడ్ చెకింగ్, వాహన తనిఖీలు, బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు డ్రంకన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ఓవర్‌లోడింగ్, మైనర్ డ్రైవింగ్‌పై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ, హెల్మెట్–సీట్‌బెల్ట్ వినియోగం పై అవగాహన పెంచాలని, అదేవిధంగా ముఖ్య కూడలిలో పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ద్వారా కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా సైబర్ నేరాలు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు, కొత్త చట్టాల పై అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుచున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, మార్కాపురం జిల్లా సీఐలు అల్తాఫ్ హుస్సేన్, అజయ్ కుమార్, సురేష్, రాజేష్ కుమార్, అస్సన్, మల్లికార్జున రావు, రామకోటయ్య, ఎస్ఐలు పాల్గొన్నారు.







షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
12.05.26 మంగళవారం

# నేను పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వలేదు

## కలెక్టర్, జెసి ఎదుట కనిగిరి తహశీల్దార్
## విచారణకు ఆదేశించిన కలెక్టర్



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 11)**

కనిగిరి మున్సిపాల్టీ పరిధిలో కోట్ల విలువ చేసే డొంక భూమికి కనిగిరి తహశీల్దార్ పొజిషన్ సర్టిఫికేట్లు ఇచ్చారు. డొంక భూమికి పొజిషన్ సర్టిఫికేట్లు గాని, డికే పట్టాలు కాని ఇవ్వకూడదని అత్యున్నత న్యాయ స్థానం చెప్పినా వాటిని ఖాతరు చేసి కనిగిరి తహశీల్దార్ తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు 20 మంది విలేకరలకు 2026 ఏప్రిల్ 29న పొజిషన్ సర్టిఫికేట్లు ఇచ్చారు. సర్వే నెం. 634/ఏ లోని డొంక పోరంబోకు భూమికి స్కెచ్ వేయించి జర్నలిస్టులకు పొజిషన్ సర్టిఫికేట్లు ఇచ్చి తన అవినీతిని బట్టబయలు కాకుండా చూసుకునేందుకు ప్రయత్నించింది. అయితే కనిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం 634/ఏ డొంక భూమికి అక్రమంగా కనిగిరి తహశీల్దార్ నర్రా జయలక్ష్మి పొజిషన్ సర్టిఫికేట్లు ఇచ్చారని విలేకరులు మార్కాపురం జిల్లా కేంద్రంలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పై అక్కడే ఉన్న కనిగిరి తహశీల్దార్‌ను పిలిచి కలెక్టర్, జెసి ఇదేంటని ప్రశ్నించారు. తాను ఎవరికి పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వలేదని చెప్పడం గమనార్హం. ఫిర్యాదు చేసిన విలేకరులు పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వకపోతే రైతులు, విలేకరుల మధ్య ఎందుకు వివాదం చోటుచేసుకుంది, పోలీసులు ఎందుకు ఆ స్థలం వద్దకు వచ్చారని కలెక్టర్ సాక్షిగా తహశీల్దార్‌ను ప్రశ్నించడంతో ఆమె మౌనం దాల్చారు. డొంక స్థలంలో లే అవుట్ గీసి 28 మందికి తహశీల్దార్ పొజిషన్ సర్టిఫికేట్లు ఇచ్చారు. హైవే రోడ్డు ఫేసింగ్‌లో ఫ్లాట్ నెం.4 ప్రధాన పత్రిక విలేకరికి ఇవ్వగా ఓ ఛానల్ నుండి తొలగించబడిన ఓ మాజీ విలేకరికి కూడా హైవే రోడ్డు ఫేసింగ్‌కు ఇవ్వడం విశేషం. వారితో పాటు నిత్యం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే ముగ్గురు విలేకరులకు కూడా రోడ్ ఫేసింగ్‌లో పట్టాలు పొందడం జరిగింది. ఫీల్డ్ స్కెచ్, పొజిషన్ సర్టిఫికేట్లు విలేకరుల వద్ద ఉన్నా తాను ఎటువంటి పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వలేదని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు పచ్చిగా అబద్దాలు చెప్పడం తహశీల్దార్‌కే చెల్లిందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కనిగిరి రెవిన్యూ కార్యాలయంలో రికార్డులు మాయమయ్యాయని కనిగిరి పోలీస్ స్టేషన్‌లో ఈ తహశీల్దార్ ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ను ప్రారంభించగా ఆ సమస్య తనకే చుట్టుకుంటుందని భావించిన తహశీల్దార్ దొంగతనం జరగలేదని విలేకరుల సమావేశంలో చెప్పడం ఆమెకే చెల్లుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కనిగిరి చరిత్రలో రెవిన్యూ రికార్డులు దొంగతనం ఈమె కాలంలోనే జరగడం గమనార్హం. కొందరు విలేకరులను తన చుట్టూ కోటరీగా పెట్టుకుని ఆమె తప్పులను బయటకు రాకుండా ఉండేందుకు తహశీల్దార్ అక్రమాలకు పాల్పడతుందనే ఆరోపణలున్నాయి. టిడిపి కి చెందిన ఓ సీనియర్ నాయకుడిని, వైసీపీకి చెందిన ఓ నామినేటెడ్ ప్రజాప్రతినిధులను సంప్రదిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడతుందనే ఆరోపణలున్నాయి. విఆర్ఓలను, కార్యాలయ సిబ్బందిని గదమాయించడం, సెల్‌ఫోన్లు బయట పెట్టి తనను కలిసేందుకు లోపలకు రావాలని కార్యాలయానికి వచ్చే వారి పై కస్సుబుస్సులాడడం జరుగుతుందని టీడీపీ నాయకులే వాపోవడం ఆశ్చర్యాన్ని కల్గించకమానదు. భూ బాధితులు తమ భూములను ఎప్పుడు ఆన్‌లైన్ నుంచి తొలగిస్తుందనే భయంతో రోజు ఆన్‌లైన్‌లో చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చల్లగిరిగిల కు చెందిన ఓ రైతు వాపోయాడు.




**పొజిషన్ సర్టిఫికేట్ల పై ఆర్డీఓతో విచారణ**
**జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు**

డొంక పోరంబోకు భూమికి పొజిషన్ సర్టిఫికేట్లు ఇచ్చిన విషయం పై కనిగిరి ఆర్డీఓతో విచారణ జరిపిస్తామని జెసి పులి శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. జిల్లాలోని తహశీల్దార్‌లు ఎవరు కూడా కలెక్టర్ అనుమతి లేకుండా ఇంటి పొజిషన్ సర్టిఫికేట్లు, ఇంటి పట్టాలు ఇవ్వకూడదని జెసి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో స్పష్టమైన మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. కనిగిరి తహశీల్దార్ బరితెగించి పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వడంతో జిల్లా అధికారులు తహశీల్దార్‌లను మౌఖికంగా ఆదేశించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రెవిన్యూ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

## జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించండి

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 11)**

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్కాపురం జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి శాఖల వారీగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలపై సంతృప్తికరంగా పనిచేయాలని సూచించారు. త్రాగునీరు, పారిశు ధ్య కార్యక్రమాలు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మరమ్మత్తులను చేపట్టాలని చెప్పారు. సంక్షేమ పాఠశాలలు, హాస్టల్స్ ను పాఠశాలల ప్రారంభం నాటికి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తయారు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటల వైపు ప్రోత్సహించాలన్నారు.

▶ మిగతా 2లో


## అద్దంకి వైపు.... కరణం చూపు ?

**అద్దంకి వైసిపికి కరణం రీ ఎంట్రీ ఇవ్వనున్నారా ?**
**వైసీపీలో అసలేం జరుగుతుంది ?**
**క్యాడర్, కార్యకర్తల్లో అయోమయం....గందరగోళం**

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 11)**

అద్దంకి వైసిపి రాజకీయాలను పరిశీలిస్తే క్యాడర్, కార్యకర్తల్లో అయోమయం...గందరగోళం పరిస్థితి ఏర్పడింది. శాసనసభ ఎన్నికల తర్వాత వైసిపి అధిష్టానం హనిమిరెడ్డి స్థానంలో పల్నాడు జిల్లాకు చెందిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత అడపాదడపా కార్యక్రమాలలో పాల్గొంటూ

4






**పవన్ కళ్యాణ్ వల్లే ఒంగోలులో రెండుసార్లు ఓడిపోయా**
**టిడిపికి నన్ను ఓడించే దమ్ము లేదు**
**కూటమి ప్రభుత్వంలో జనసేన కార్యకర్తలకు అన్యాయం జరిగింది**
**స్థానిక సంస్థల ఎన్నికలలో దానిని పూడ్చుకుందాం**
**జనసేన పార్టీ ఆరు జిల్లాల కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి**
**సమావేశంలో కనిపించని రియాజ్ వర్గం**

## నేను ఎవరిని లెక్క చేయను సాఫ్ట్‌గా ఉంటే సాఫ్ట్, కయ్యానికైనా సై

▶ 2లో




## ప్రతి వర్షం నీటి బొట్టును ఒడిసి పట్టి, భూగర్భ జలాన్ని పెంచడమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 11)**

ప్రతి వర్షం నీటి బొట్టును ఒడిసి పట్టి, భూగర్భ జలాన్ని పెంచడమే లక్ష్యంతో ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జలధార-జలహరతి-సాగునీటి సంఘాల భాద్యత కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు జలవనరులు, డ్వామా, గ్రౌండ్ వాటర్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై జిల్లాలో చేపడుతున్న జలధార -జలహరతి-సాగునీటి సంఘాల భాద్యత కార్యక్రమం పురోగతి పై క్షుణ్ణంగా సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో జలధార-జలహరతి-సాగునీటి సంఘాల భాద్యత కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నందున ప్రజలు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు, సాగు నీటి సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని నీటి సంరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడికక్కడ వర్షపు నీటిని ఒడిసి పట్టి, భూగర్భ జలాన్ని పెంచడమే

▶ 2లో

# నేను ఎవరిని లెక్క చేయను
# సాఫ్ట్‌గా ఉంటే సాఫ్ట్, కయ్యానికైనా సై












(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 11)

రాజకీయాలలో నేను ఎవరిని లెక్క చేయను అని మాజీ రాష్ట్ర మంత్రి, ఆరు జిల్లాల జనసేన పార్టీ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కార్యకర్తల కోసం ఎంత దూరమైనా పోతానని హామీ ఇచ్చారు. ఒంగోలులోని బాలాజీ తిరుపతి రావు కళ్యాణమండపంలో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల స్థానిక సంస్థల డి లిమిటేషన్ సమావేశం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరిణి శ్రీనివాసులు, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, అనంతపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ వరుణ్‌తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాను జనసేన పార్టీలో చేరిన తరువాత ఒంగోలు నందు మొట్టమొదటి సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. తాను వైసీపీలో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ తన పట్ల చూపిన అభిమానం మరువలేనిదని అన్నారు. తాను ఒంగోలులో ఏడుసార్లు ఎన్నికలలో పాల్గొనగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేశానని గుర్తు చేశారు. ఒంగోలులో టిడిపికి తనను ఓడించే శక్తి లేదన్నారు. ఓడిపోయిన రెండుసార్లు కేవలం పవన్ కళ్యాణ్ వల్లే ఓడిపోయానని పేర్కొన్నారు.ఒంగోలులో కాపు సామాజిక వర్గం, కమ్మ సామాజిక వర్గం ఎక్కువుగా ఉందని తెలిపారు. రెడ్డి సామాజిక వర్గం ఓటింగ్ చాలా తక్కువ అన్నారు. పవన్ కళ్యాణ్ కోసమే తాను జనసేన పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. అయితే తాను జనసేన పార్టీ నాయకుల పై వంద కేసులు పెట్టానని తప్పుడు ప్రచారం చేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తాను జనసేన పార్టీలో చేరటం చాలా మందికి ఇష్టం లేదన్నారు. తాను జనసేన నాయకుల పై కేసులు పెట్టాను అనేది నిరూపించాలని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వ పాలనలో జనసేన పార్టీ కార్యకర్తలకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన పార్టీ బలంగా ఉన్న ప్రతి చోట పోటీచేసి కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.జిల్లాలో జనసేన బలం ఎక్కువుగా ఉన్న చోట జనసేన తరుపున పోటీ చేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. గడిచిన రెండు ఏళ్ల కాలంలో పార్టీ నాయకులకు అన్యాయం జరిగిందని అన్నారు. పార్టీలో రెండు వర్గాలు ఉండకూడదని హితవు పలికారు. అందరూ సమన్వయంగా పని చేసి పవన్ కళ్యాణ్‌ను ఉన్నత స్థాయిలో నిలిపేందుకు అందరూ పని చేయాలని పిలుపు నిచ్చారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరిణి శ్రీనివాసులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాలతో స్థానిక సంస్థలలో డి లిమిటేషన్ ప్రక్రియలో భాగంగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాలో పర్యటించి కార్యకర్తల మనోభావాలను తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యకర్తలకు న్యాయం చేసేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్, సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ చీకటి వంశీధీప్, నియోజకవర్గాల సమన్వయకర్తలు కందుకూరి బాబు, ఆమంచి స్వాములు, ఇమ్మిడి కాశీనాథ్, బెల్లంకొండ సాయిబాబు, మల్లిఖార్జున్, వరకూటి నాగరాజు, కనపర్తి మనోజ్, ఆలా అనిల్, దేవకి వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, మలగ రమేష్, నాగిశెట్టి బ్రహ్మయ్య, చీకటి వంశీ, జడ బాల నాగేంద్రతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి విచ్చేసిన జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

**సమావేశంలో చిన్నపాటి రభస...**

సభ కార్యక్రమం ప్రారంభంలో అద్దంకి, యర్రగొండపాలెం జనసేన కార్యకర్తల మధ్య స్వల్ప వివాదం చోటు చేసుకుంది. యర్రగొండపాలెంకు చెందిన జనసేన ఇంచార్జీ వైసీపీకి పని చేస్తున్నారంటూ ఆందోళన చేపట్టగా స్పందించిన బాలినేని త్రీ మెన్ కమిటీ ఏర్పాటు చేసి న్యాయం చేస్తామని వారికి హామీ ఇవ్వడంతో కార్యకర్తలు ఆందోళన విరమించారు.

**కనిపించని రియాజ్ వర్గం...**

జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, ఉడా చైర్మన్ షేక్ రియాజ్ వర్గం సమావేశంలో కనిపించలేదు. ముందు నుండి జనసేన పార్టీలోకి బాలినేని చేరటం ఆ వర్గానికి ఇష్టం లేదు. వైసీపీలో ఉన్నప్పుడు మంత్రిగా ఉన్న బాలినేని జనసేన పార్టీ కార్యకర్తల పై అనేక తప్పుడు కేసులు పెట్టించారని ఆ వర్గం బాలినేని పై గుర్రుగా ఉంది. ఒంగోలులో జనసేన పార్టీ నిర్వహించే కార్యక్రమాలు ఎవరికి వారే యమున తీరే అన్న తీరుగా వ్యవహరిస్తుంటారు. రెండు వర్గాలు కలిపి ఒక్క కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేసిన దాఖలాలు లేవు. ఈ సమావేశంలో జనసేన పార్టీలోని వర్గ విభేదాలు స్పష్టంగా బహిర్గతమయ్యాయి.

# తెలుగు భాషకు ప్రపంచ ఖ్యాతిని తీసుకొచ్చిన ప్రముఖులు ప్రకాశం జిల్లాలో ప్రభావించారు


## ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 11)

తమ సంగీత సాహిత్యాలతో తెలుగు భాషకు ప్రపంచ ఖ్యాతిని తీసుకు వచ్చిన ప్రముఖులు ప్రకాశం జిల్లాలో ప్రభావించరని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో కొప్పోలులోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రకాశంజిల్లా తెలుగువెలుగులు కార్యక్రమాన్ని గురుంచి ఆయన మాట్లాడుతూ డిసెంబర్ లో 4వ ప్రపంచ తెలుగు మహాసభలు బాలల కోసం ఇదే స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 14 సంవత్సరాల లోపు తెలుగు బాలబాలికలు ఈ మహాసభలలో పాల్గొంటారని అన్నారు. బాలబాలికలచే అష్టవధానం, హరికథలు, బుర్రకథలు, తోలుబొమ్మలాట, తప్పెటగుండ్లు, పద్యధారణ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తమన్నారు. కెన్యా దేశాధ్యక్షుడు, మన రాష్ట్రపతిని ముఖ్య అతిధులుగా ఆహ్వానించామని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాషోద్యమం గృహోద్యమంగా రావాలనే ఉద్దేశ్యంతో బాలలకు తెలుగు మహాసభలు నిర్వహించడం భాషా వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. ప్రకాశంజిల్లా రచయితల సంఘంతో పాటు జిల్లాలోని అన్ని సాహిత్య, కళాసంఘాల సహకారం ఉంటుందని అన్నారు. మహాసభల జాతీయ సంచాలకురాలు కొల్లి రామావతి మాట్లాడుతూ.. ఇప్పటికే పలుజిల్లాలలో సన్నాహక సదస్సులు ఏర్పాటు చేశామని అన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం సంచాలకులు, నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామచంద్రుని రమేష్ కృష్ణ, ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, ఆంధ్ర సారస్వత పరిషత్ జిల్లాశాఖ అధ్యక్షులు మూడమంచు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం పాలూరి శివప్రసాద్, కప్పగంతుల మధుసూదన శాస్త్రి, అన్ను విజయ కుమారి, టి అరుణ, పి రాజ్యలక్ష్మి, డాక్టర్ సంతవేలూరు కోటేశ్వరరావు, ఎస్ఎండి రఫీ, కెఎస్వి ప్రసాద్, గాడేపల్లికి దివాకరదత్తు, నల్లూరి కాంతి, అంగలకుర్తి ప్రసాదు, నారాయణ బాలసుబ్రమణ్యం, పిన్ని వెంకటేశ్వర్లు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, బీనీడి కృష్ణయ్య, నెమ్మాని సీతారామమూర్తి, ఐ మురళీకృష్ణ, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, సయ్యద్ ఇస్మాయిల్, ఎంవీఎస్ శాస్త్రి, గణపతిరాజు వెంకట మల్యాద్రి పాల్గొని జిల్లాలోని సంగీత, సాహిత్య, కళా, నాటక రంగ ప్రముఖుల గురించి ప్రసంగించారు. అనంతరం ప్రసంగీకులను గజల్ శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.



# ప్రతి వర్షం నీటి బొట్టును ఒడిసి పట్టి, భూగర్భ జలాన్ని పెంచడమే లక్ష్యం



ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. వంద రోజుల ప్రణాళికతో జలధార కార్యక్రమం కింద ప్రజల భాగస్వామ్యంతో ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేసి అన్ని గ్రామాల్లో నీటి నిల్వకు అవకాశం ఉన్న పనులను చేపట్టేలా ప్రణాలికలు రూపొందించడం జరిగింది. వంద రోజుల కార్యాచరణతో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జులై 14వ తేదీ వరకు జలధార పనులు కొనసాగనున్నాయన్నారు. ఈ 100 రోజుల కార్యాచరణతో జిల్లాలో చెరువుల పునరుద్ధరణ ప్రణాలికలు, నీటి సంరక్షణ నిర్మాణాలకు శ్రీకారం, ఫీడర్ కెనాల్స్, చెరువు పూడికతీత పనులతో చెరువుల నీటి నిల్వ సామర్థ్యం రెట్టింపు చేయడం, చెరువుల గట్లను బలోపేతం చేయడం, జంగిల్ క్లియరెన్స్ చేయడం, తూములు, అలుగుల మరమ్మతులతో పాత సాగునీటి వ్యవస్థకు కొత్త జీవం పోయడం, గ్రామాల్లో రైతు సంఘాల పర్యవేక్షణలోనే పనులు జరుగుతుండటంతో పారదర్శకతకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఈ జలధార కార్యక్రమాన్ని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయడం వల్ల ఉపాధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సాగు నీటి సామర్ధ్యం పెరిగి రైతులకు రెట్టింపు ప్రయోజనం కలుగుతోందన్నారు. చెరువులు, ఫీడర్ కెనాల్స్ పూడికతీతకు సంబంధించి తమ స్థానిక అవసరాలకు సంబంధిత పూడికతీత మట్టిని వినియోగించుకోవచని, అయితే సంబంధిత ఇరిగేషన్, పంచాయితీరాజ్‌శాఖ అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ వారం జిల్లాలోని ప్రతి మండలంలో ఒక చెరువును పునరద్దరించే కార్యక్రమాన్ని చేపట్టి, ఈ కార్యక్రమంలో అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జలధార–జలహరతి–సాగునీటి సంఘాల భాద్యత కార్యక్రమాన్ని ఒక యజ్ఞం లాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, గ్రౌండ్, వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి వైపు.... కరణం చూపు ?

వస్తున్నారు. ఇటీవల ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పై వ్యతిరేక గళం వినిపించిన బల్లికురవ మండల అధ్యక్షుడు దేవినేని కృష్ణబాబును సస్పెండ్ చేయడంతో వైసీపీలో రాజకీయాలు రసవత్తంగా మారాయి. ఈ నేపథ్యంలో గతంలో అద్దంకి నుంచి పోటీ చేసిన కరణం వెంకటేష్ మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్నారనే వార్త నియోజకవర్గంలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలోనే ఆయన పలు కార్యక్రమాలలో తరచూ పాల్గొంటున్నారని ఆ పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు. చీరాల వైసీపీకి ఆమంచి కృష్ణమోహన్ వస్తున్నారని, కరణం వెంకటేష్ చూపు మళ్లీ అద్దంకి వైపు ఉందని వారిలో వారే అంచనాలు వేస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఢీకొనాలంటే కరణం ఫ్యామిలీ అయితేనే కరెక్ట్ అని వారు భావిస్తున్నారు. 2029 ఎన్నికలకు ఒక సంవత్సరం ముందుగా కరణం వెంకటేష్ రావచ్చని కార్యకర్తల్లో జోరుగా చర్చ మొదలైంది. ఇదంతా ఒక ఎత్తు అయితే గతంలో అద్దంకిలో చక్రం తిప్పిన నేత మళ్లీ వైసీపీలోకి వస్తారనే ప్రచారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ సారి వైసిపి టికెట్ ఆయనదేనా అనే సందేహాలు వైసిపిలో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆ నేత కూడా తరచూ వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం, వైసిపి చెందినవారు కూడా కలవటం సందేహాలకు మరింత ఊతమిస్తున్నాయి. వైసీపీలో అసలేం జరుగుతుందనేది కార్యకర్తల్లో నెలకొన్న ప్రశ్న....మొత్తం మీద వీటన్నిటికీ తెరపడాలంటే మరో ఏడాది పాటు ఆగాల్సిందేనని నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

# జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించండి

అదే విధంగా గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు సీజన్ నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక నెలలో నాలుగు శుక్రవారాల పాటు వారాలు పాటు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో పిజిఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఐసిడిఎస్ ఇన్చార్జి పీడీ పద్మావతి, మైక్రో ఇరిగేషన్ పీడీ జెన్నెమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 11)

ఎండల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాల వద్ద చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, వేసవిలో కార్యాలయలకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇది ఎంతగానే దోహదపడుతుందని మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి అన్నారు. సోమవారం మండల కార్యాలయ సముదాయం నందు మండల తెదేపా నాయకుల అధ్వర్యంలో దాత మోటుమర్రి రామసుబ్బారావు సహయ,సహకారలతో ఏర్పాటు చేసిన శీతల నీటి చలివేద్రంన్ని మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు , ఎంపిడిఓ కె.ధనలక్ష్మి లు ముఖ్య అతిధులగా హాజరై శీతల మంచి నీటి చలివేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాత,సీతారాముల అలయ ధర్మకర్త, తెదేపా బాపట్ల పార్లమెంట్ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు మోటుమర్రి రామసుబ్బారావు మజ్జిగ పంపిణీ చేసారు. వేసవి మొత్తం దాత మోటుమర్రి రామసుబ్బారావు మంచినీటి సరఫరా, కేంద్ర నిర్వహణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు అబ్దుల్ కలాం ఆజాద్, నరహరి శ్రీనివాసరావు, సందు శ్రీనివాసరావు, తుమ్మలపెంట జయరావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, శిఖరం సూరిబాబు, గంటా వెంకట నారాయణ, మెట్టు సుబ్బారావు, షేక్ జిలాని, కొక్కిలిగడ్డ రామాంజనేయులు, ధర్మవరపు యేసునారాయణ, కోటా శివరామకృష్ణ, తుమ్మలపెంట శ్రీనివాసరావు (చిన్న), మాచవరపు బాలు, సర్వేయర్ సజ్జ లోకేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది సుధీర్, ఫణీంద్ర, రెవెన్యూ, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర సేవలు అందించాలి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## వలేటివారిపాలెం తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 11)

వలేటివారిపాలెం తహసీల్దార్ కార్యాలయాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కరించారు. పెండింగ్ ఎన్ని ఉన్నాయి అనే అంశాలపై దృష్టి పెట్టారు. అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తహసిల్దార్ మధుసూదన్ రావును ఆదేశించారు. కొంతమంది వీఆర్వోలు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నట్లు, అర్జీదారులను పదేపదే తిప్పుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటివారు వెంటనే తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. రెవిన్యూ సమస్యల పట్ల, బాధ్యతగా వ్యవహరించి పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు.

# నిర్ణీత కాలపరిమితి లోపల విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలి

## మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 32 ఫిర్యాదులు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 11)

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించటమే లక్ష్యంగా మార్కాపురంలో జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంభందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి,నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 32 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్, పొదిలి సీఐ రాజేష్ కుమార్, కంభం సీఐ మల్లికార్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజలకు తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించవద్దు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 11)

ప్రజలకు త్రాగునీటి సరఫరా, నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు, నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. జిల్లాలో కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా తీరుపై సోమవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. మోటార్ల నిర్వహణ, నీటి ట్యాంకులను శుభ్రం చేస్తున్న తీరు, క్లోరినేషన్, పైప్ లైన్ వాల్వు, పరిసరాల పరిశుభ్రతపై కలెక్టర్ సమీక్షించారు. క్లోరినేషన్, ట్యాంకుల క్లీనింగ్ లకు జిల్లావ్యాప్తంగా ఉమ్మడిగా ఒక తేదీని నిర్ణయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అన్ని గ్రామాల్లో ప్రభుత్వం కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీటినే ప్రజలు తాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దిశగా నీటి వనరుల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న నీటిలో ఉండే ఖనిజాల విలువలను కూడా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం చేపట్టిన జల సురక్ష కార్యక్రమ ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు కంటే తక్కువ ఎత్తులో ఉండే పైప్ లైన్ వాల్వును ఎక్కువ ఎత్తులో ఉండేలా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి పైపుల ద్వారా సరఫరా అవుతున్న నీటి పరిమాణాన్ని, క్లోరినేషన్ విధానాన్ని నిరంతరం పరిశీలించేందుకు అవసరమైన ఆధునిక పరికరాలను కూడా సమకూర్చుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ విషయాల్లో కాంట్రాక్టు ఏజెన్సీలు ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్రాగునీటికి సంబంధించి ' పల్లెనిద్ర ' కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ప్రభుత్వం విడుదల చేసిన అత్యవసర నిధుల నుంచి తక్షణమే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమస్యలను పరిష్కరించడంతో పాటు వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఎద్దడి లేకుండా సురక్షిత నీటి సరఫరా లక్ష్యంగా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో త్రాగునీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపైనా ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వంతో దివ్యాంగ విద్యార్థిని కుటుంబానికి కుట్టు మిషన్ అందజేత



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 11)

పీసీ పల్లి మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన ముంగర హెబ్సిబా అనే దివ్యాంగ విద్యార్థిని కుటుంబానికి తన సొంత నిధులతో కుట్టు మిషన్‌ను విద్యాశాఖ అధికారులు జి సంజీవి, ఆర్ శ్రీనివాసులు, కంప్యూటర్ ఆపరేటర్ మాధవ్‌లు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హెబ్సిబా కుటుంబ సభ్యులతో కొంతసేపు ఆప్యాయంగా మాట్లాడి వారి జీవన శైలి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం టీచర్లు నాగేశ్వరరావు, శ్వేషిక, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లిలో కొనుగోళ్లు ఆపిన పొగాకు రైతులు

## 70 శాతం చెక్కులను వెనక్కి పంపిన వైనం

## విషయం తెలుసుకొని వేలం కేంద్రాన్ని సందర్శించిన రైతు సంఘం నాయకులు

## రైతులు ఇబ్బందులను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జజ్జర జయంత్ బాబు



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, మే 11)

కొనుగోలు వేలం కేంద్రానికి తీసుకొచ్చిన పొగాకు చెక్కులను నోబిడ్ ల వంకతో తిరిగి వెనక్కి పంపిస్తుండడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సోమవారం రైతులు నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రపాడు, గాడిపర్తివారిపాలెం గ్రామాలకు చెందిన దాదాపు 350కు పైగా పొగాకు చెక్కులను రైతులు వేలం కేంద్రానికి తీసుకొచ్చారు. నోబిడ్ ల వంకతో 70 శాతం చెక్కులను వెనక్కి పంపడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు కొనుగోలు కేంద్రాన్ని నిలుపుదల చేశారు. వెంటనే విషయం తెలుసుకున్న రైతు సంఘం నాయకులు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జజ్జర జయంత్ బాబు మాట్లాడుతూ మార్కెట్లో పొగాకు సంక్షోభం ఉండడం, బయ్యర్ లు ఆసక్తి చూపకపోవడం, కర్ణాటక మార్కెట్ ఇంకా క్లోజ్ చేయకపోవడంతో సరైన ధరలు రావడంలేదని పేర్కొన్నారు. ఇదే క్రమంలో వేలం కేంద్రానికి వచ్చిన పొగాకు చెక్కులను బాగాలేవని నేపంతో తూతూ మంత్రంగా కొనుగోలు చేసి మిగతా వాటిని వెనక్కి పంపిస్తున్నారు. సరైన ధరలు లేకపోవడంతో రైతులకు బ్యారెన్ కు వచ్చి రూ.4 లక్షల వరకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 18వ తేదీన పొగాకు రైతుల సమస్యల మీద ఒంగోలులోని రంగా భవనంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో పొగాకు రైతులు హాజరయ్యి భవిష్యత్ కార్యాచరణకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీకాంత్, కనపర్తి సుబ్బారావు, చెరుకూరి వాసు, రైతులు పాల్గొన్నారు.

# మాభూమిని అమ్మడానికి నిరాకరించామని అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారు

## నల్లూరి ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్‌కు వినతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 11)

మాభూమిని అమ్మడానికి నిరాకరించామని, అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారంటూ జిల్లా కలెక్టరేట్‌లోని స్పందనలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిలకు నల్లూరి ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం యరజర్ల గ్రామం, సర్వే నంబర్ 42- 9లో 44 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. మేము ఆ భూమిని మా పూర్వీకుల ఆస్తిగా సాగు చేస్తున్నాము, ఆ సర్వే నంబర్లోని భూమిపై రుణాలు కూడా తీసుకున్నాము. మా కుమారుడు నల్లూరి బ్రహ్మయ్య హైదరాబాద్లోని ఒక సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. నా కుటుంబం మా గ్రామం యరజర్లలో నివసిస్తోంది. మా భూమి పక్కనే ఉన్న సర్వే నంబర్ 42-7లో 38 సెంట్ల భూమిని 2022లో కొనుగోలు చేసిన గుండపనేని నారాయణమ్మ, ఆమె భర్త గుండపనేని శ్రీనివాసులు, ఒంగోలు టీడీపీ మండల అధ్యక్షుడు అనే రైతు దంపతులు, మేము వారు కొనుగోలు చేసిన 42-7 మరియు 42-10 భూముల మధ్య ఉన్నాము. తన భూమిని ఒకే ప్లాటుగా చేయడానికి మా భూమిని అమ్మమని అతను మమ్మల్ని అడిగాడు, కానీ మాకు వ్యవసాయానికి కేవలం 2 ఎకరాల భూమి మాత్రమే ఉన్నందున మేము అమ్మడానికి నిరాకరించాము అని, మా భర్త, వృద్ధులు, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు, నేను అంధురాలుని. వస్తువులను స్పష్టంగా గుర్తించలేను. మేము మా భూమిని అమ్మడానికి నిరాకరించడంతో, అతను మా భూమిలో కౌలు సాగు కోసం అడిగి, సరిహద్దులను ధ్వంసం చేసి, రెండు మూడు సంవత్సరాల పాటు కౌలు కోసం దానిని సాగు చేసేవాడు. గత సంవత్సరం, కౌలు సరిపోకపోవడంతో మేము మా భూమిని సాగు చేయాలనుకున్నప్పుడు, అతను భూమిని ఖాళీ చేయకపోవడమే కాకుండా, మా కుటుంబాన్ని అంతం చేస్తానని బెదిరించారు. ఇప్పటికి కూడా మమ్మల్ని కొట్టి మా మీదనే రాజకీయ ప్రభావంతో కేసులు పెట్టిస్తా అని బెదిరిస్తున్నాడు. అతను నాకు పింఛను ఆపేస్తానని మమ్మల్ని బెదిరించాడు. మేము ప్రకాశం కలెక్టరేట్ లో అనేక ఫిర్యాదులు చేశాము. మంత్రి లోకేష్ బాబుకి కూడా ఫిర్యాదు చేశాము. సర్వే నంబర్ 42-9లోని మా భూమిలో గుండపనేని శ్రీనివాసులు అక్రమంగా ఆక్రమించుకున్నారని, భూమి హద్దులు గుర్తించాలని లోకేష్ అన్న బృంద సభ్యుడు జ్ఞానేంద్ర ప్రసాద్, కలెక్టర్ రాజాబాబుని అభ్యర్థించారు. రాజాబాబు ఆదేశాలు మాజీ తహశీల్దార్ రసూల్‌కి చేరాయి. గుండపనేని శ్రీనివాసులు స్థానిక ఎమ్మెల్యే పేరుతో రాజకీయ పలుకుబడితో ఎంఆర్ఓను ఎటువంటి చర్య తీసుకోకుండానే పరిమితం చేశాడు. అతను మండల అధ్యక్షుడిగా ఉంటూ ఎస్సీ, ఎస్టీల పై అకృత్యాలకు సంబంధించినవి వంటి చట్టవిరుద్ధమైన కేసులు మా పై నమోదు చేయిస్తానని తరచుగా మమ్మల్ని బెదిరిస్తున్నాడని, తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు చీఫ్ విప్ జీవి ప్రజాదర్బార్

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 11)



వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై మంగళవారం వినుకొండ పట్టణం చీఫ్ విప్ వారి కార్యాలయం నందు 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి 01:00 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీ ని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు.నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

## ఐనవోలులో పోలీసుల మెరుపు తనిఖీలు

### 37 బైకులు, మారణాయుధాలు స్వాధీనం







(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మే 11)

పల్నాడు జిల్లా ఐనవోలులో పోలీసులు భారీ ఎత్తున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం ఈ తనిఖీలు చేపట్టారు. ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలోని ప్రతి ఇల్లు మరియు వీధిని పోలీసులు జల్లెడ పట్టారు. నేర నియంత్రణే లక్ష్యంగా సాగిన ఈ ఆపరేషన్‌లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని సుమారు 37 ద్విచక్ర వాహనాలతో పాటు, అనుమానాస్పదంగా ఉన్న గడ్డపారలు, కత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ గ్రామస్తులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు లేదా అనుమానిత కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 11)


ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, ఎస్డిసిలు శ్రీధర్‌రెడ్డి, మాధురి, విజయజ్యోతి, డిపిఓ వెంకటేశ్వరరావులతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుచున్నదని, ఇటీవల జరిగిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో కూడా ముఖ్యమంత్రి ఈ విషయాన్ని స్పష్టం చేయడం జరిగిందన్నారు. ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చే ప్రతి అర్జీని సంబంధిత శాఖలు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరం పరిష్కరించడంతో పాటు అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం ఉండాలన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను అర్జీదారునికి అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదన్నారు. సమస్యపై తీసుకున్న చర్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, అర్జీ మరలా రీ ఓపెన్ అయ్యే పరిస్థితి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ రోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో మొత్తం 254 వినతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## మహా స్వప్న ప్రసంగంలో మహమ్మద్ రఫీకి అరుదైన గౌరవం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 11)



ఒంగోలులోని నెక్స్టజెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆంధ్రసారస్వత పరిషత్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు, బాలలు 2026 సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా తెలుగు వెలుగులు అనే అంశం పై విశిష్ట తెలుగు సాహిత్య మహా సదస్సు ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో మార్కాపురం జిల్లా తర్లుపాడు మండల కేంద్రానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులైన ఎస్ఎండిరఫీ "మహాస్వప్న" అనే అంశం పై సభలో అత్యద్భుతంగా ప్రసంగించడంతో ఆయనకు అరుదైన గౌరవం లభించింది. దీంతో ఆయనను ఆంధ్రసారస్వత పరిషత్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్, జాతీయ కార్యదర్శి కొల్లి రమావతి, ప్ర.ర.సం అధ్యక్ష, కార్యదర్శులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, యత్తపు కొండారెడ్డి, పాఠశాల యాజమాన్యం, సయ్యద్, మహమ్మద్ రఫీని శాలువాలు, మెడల్, సర్టిఫికెట్‌లతో ఘనంగా సత్కరించారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ఆయన మిత్ర బృందం, అభిమానులు, శ్రేయోభిలాషులు శుభాభినందనలు తెలియజేశారు.

## ప్రజల సంతృప్తి మేరకు పనిచేయడమే అధికారుల లక్ష్యం

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 11)

ప్రజల సంతృప్తి మేరకు పనిచేయడమే అధికారుల లక్ష్యమని ఆ దిశగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ లో ఆమె ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని శాఖల్లోనూ ప్రజల సంతృప్తి మేరకు అధికారులు పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల అమరావతిలో జరిగిన సీఎం కాన్ఫరెన్స్లో పలు శాఖల పనితీరు ఏమాత్రం బాగాలేదని విషయం వెల్లడైందన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మార్కాపురం జిల్లా ఇంకా మెరుగుపడాల్సిన విషయాన్ని అధికారులకు వివరించారు. ముఖ్యంగా ఐసిడిఎస్, ఆర్టీసీ, మున్సిపల్ శాఖ ల వెనుకబాటు తనాన్ని నొక్కి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం లేదన్నారు. దీంతో ఈ అంశంలో వెనుకబడి ఉన్నామన్నారు. ప్రతి బుధ, శనివారాల్లో జిల్లా అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి ఫొటోస్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఇకనుంచి అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 183 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూకు సంబంధించిన 118, ఇతర సమస్యలపై 65 అర్జీలు వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు ప్రభాకర్, వెంకట శివరామిరెడ్డి, హౌసింగ్ పీడీ మోహన్‌రావు, జిల్లా రవాణాశాఖ అధికారి రాంబాబు, డిఎల్‌డిఓ బాలు నాయక్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, డీఎస్ఓ అంకయ్య, జిల్లాలోని అన్ని మండలాల తాహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధికి చిరునామాగా కూటమి పాలన

## వినుకొండ గిరి ప్రదక్షిణ రోడ్డు పనులను తనిఖీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 11)

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. వినుకొండలో రూ.1.85 కోట్ల వ్యయంతో చేపట్టిన రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా, భక్తులు మరియు స్థానికుల సౌకర్యార్థం పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.9.70 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆ అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే అభివృద్ధిని గాడిలో పెట్టిందని ఆయన పేర్కొన్నారు. అమరావతి రాజధాని పనులు, పోలవరం ప్రాజెక్టును వేగవంతం చేయడంతో పాటు, గతంలో నిలిచిపోయిన రోడ్లు, డ్రైనేజీ పనులకు భారీగా నిధులు విడుదల చేశామని తెలిపారు. ముఖ్యంగా వినుకొండ నియోజకవర్గంలో బీటీ రోడ్లు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, టిడ్కో ఇళ్లకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు 'జలధార' ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తున్నామని వివరించారు. సంక్షేమ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన చంద్రబాబు నాయుడు, పెన్షన్‌ను రూ.3,000 నుండి రూ.4,000కు పెంచి ఒకటో తేదీనే నేరుగా ఇంటి వద్దకే అందిస్తున్నారని జీవీ ఆంజనేయులు గుర్తుచేశారు. 'తల్లికి వందనం', మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 'దీపం' పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు 'అన్నదాత సుఖీభవ' పెట్టుబడి సాయం అందిస్తూ ప్రతి వర్గానికి అండగా నిలుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని, కానీ కూటమి ప్రభుత్వం 16,340 పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిందని చెప్పారు. వినుకొండలో గత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అక్రమాలకు పాల్పడి తన సొంత ఆస్తులకే రోడ్లు వేయించుకున్నారని, అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని ఆయన ధ్వజమెత్తారు.ఇదే క్రమంలో రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్‌పై జీవీ ఆంజనేయులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ తీరు "దెయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు పెద్దపీట వేసిందని, శాంతిభద్రతల పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ పోలీసు వ్యవస్థ దేశంలోనే అవార్డులు పొంది ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. అలాంటి గౌరవప్రదమైన పోలీసు వ్యవస్థను అభాసుపాలు చేసేలా జగన్ ట్వీట్ చేయడం బాధాకరమని, కనీసం లా అండ్ ఆర్డర్ పట్ల అవగాహన లేని జగన్ పోలీసులపై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

## శ్రీనగర్‌లో ఎంపి మాగుంట పలు ప్రాంతాల క్షేత్ర సందర్శన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 11)

శ్రీనగర్‌లో పలు ప్రాంతాల క్షేత్రాలను ఒంగోలు ఎంపి, కమిటీ చైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం సందర్శించారు. ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి సంబంధిత అధికారులతో కలసి శ్రీనగర్ సిటీలో జీలం రివర్ ఫ్రంట్, లాల్ చౌక్ పబ్లిక్ స్క్వేర్, అమీరా ఖడల్ పాదాచారుల వద్ద వంతెన, బలిదాన్ స్తంబ్ తదితర ప్రదేశాల క్షేత్ర సందర్శించారు. ఈ సందర్శనలలో అధికారులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

## ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 11)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా సోమవారం విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం వారికి క్విజ్ పోటీలు నిర్వహించారు. రోజు రోజుకు ఎక్కువ మంది విద్యార్థులను గ్రంథాలయానికి పంపిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుతూ సోమవారం కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు గ్రంథాలయ భవన దాత కోటిరెడ్డి సుచరితారెడ్డి, స్వర్గీయ దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డి పేరు మీద విద్యార్థులకు స్నాక్స్ అందించి పిల్లల ప్రేమకు పాత్రులయ్యారు. ఈ సందర్భంఘా గ్రంథ పాలకుడు వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 35 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.



## నా భూమి నాకు ఇప్పించండి నా భూమిలో దొంగ రిజిస్ట్రేషన్లు

### రిజిస్ట్రేషన్ ఆఫీసు దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం

### వాపోతున్న బాధితుడు తానికొండ మురళీకృష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 11)

1969 లోని లింకు డాక్యుమెంట్లు ద్వారా కొనుగోలు చేసిన భూమిని వివాదాస్పదం చేస్తున్నారని ఒంగోలు సంతపేట కు చెందిన తానికొండ మురళీకృష్ణ వాపోయారు. పెళ్లూరు సర్వే నెంబర్ 112/1, 108/5 లో ఎకరా 18 సెంట్లు భూమిని 1969 లింక్ డాక్యుమెంట్లు ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే కొంతమంది దౌర్జన్యంగా తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. ఈ భూమి సిట్ పరిధిలో ఉన్నప్పటికీ జిల్లా రిజిస్టర్ కార్యాలయం అధికారులు యదేచ్ఛగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి తన భూమిని తనకు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వడ్డెరలు

### క్వారి డీజిల్‌కు 15% రిజర్వేషన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 11)

వడ్డెర సామాజిక వర్గానికి క్వారి లీజుల కేటాయింపులో సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల వడ్డెరలు హర్షం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి వడ్డెర సోదరులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వడ్డెరలకు క్వారి డీజిల్‌లో 15% రిజర్వేషన్లు కల్పించాలని, లీజ్ సీనరీస్లో 50% రాయితీ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వడ్డెర జీవితాల్లో వెలుగులు నింపి ఆదుకోటమేనన్నారు. నిరుపేద వడ్డెర్ల ఆర్థిక అభివృద్ధికి, వారి స్వతహాగా పరిశ్రమలు పెట్టుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్నికల సమయంలో వడ్డెర్లకు రోడ్డు మెటల్, ఇతర గనుల లీజులు కేటాయిస్తామని ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ముందుకొచ్చి రాయితీలు కల్పిస్తూ గనుల శాఖ ఆదేశాలు ఇవ్వటం ఎంతో సంతోషకరమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు క్వారి లీజ్, సీనరైజ్ రాయితీ వడ్డెరలను ఎంతగానో ఆదుకుంటుందని, ఇంత మంచి అవకాశాన్ని కల్పించి వడ్డెరలను ఆదుకున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడు, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కు వినుకొండ వడ్డెరల సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చేతివృత్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 11)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని కులాలకు, ముఖ్యంగా చేతివృత్తులపై ఆధారపడి జీవించే సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తోందని వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ కొనియాడారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వడ్డెర సామాజిక వర్గీయులు నిర్వహించిన సీఎం చంద్రబాబు చిత్రపట పాలాభిషేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం వడ్డెరలకే కాకుండా అన్ని కుల వృత్తుల వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. మత్స్యకారుల కోసం మత్స్యకార భరోసా సాయాన్ని 20,000 రూపాయలకు పెంచడమే కాకుండా, వేట సమయంలో మరణించిన వారికి 10 లక్షల రూపాయల బీమా కల్పిస్తోందని ఆయన గుర్తుచేశారు. నాయీ బ్రాహ్మణులకు సొంత షాపుల కోసం ఆర్థిక సాయంతో పాటు, సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ వారి ఆర్థిక భారాన్ని ప్రభుత్వం తగ్గించిందని వివరించారు. అలాగే, చేనేత కార్మికులకు నేతన్న భరోసా కింద ఏడాదికి ఇచ్చే సాయాన్ని 25,000 రూపాయలకు పెంచడం, మగ్గాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం నేతన్నల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గీత కార్మికుల కోసం గీత కుల భరోసా ద్వారా ప్రమాద బీమాను 10 లక్షల రూపాయలకు పెంచి వారి కుటుంబాలకు భరోసా కల్పించారని మురళీకృష్ణ పేర్కొన్నారు. వడ్డెరలకు క్వారీ లీజుల్లో 15 శాతం రిజర్వేషన్, సీనరేజీలో 50 శాతం రాయితీ కల్పించడం విప్లవాత్మక నిర్ణయమని, దీనివల్ల నిరుపేద వడ్డెర్లు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వ ఫలాలు నేరుగా అందుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ వడ్డెర సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో ముఖ్యంగా మీసాల మురళీకృష్ణతో పాటు వడ్డెర సంఘం ప్రతినిధులు, స్థానిక టీడీపీ కార్యకర్తలు మరియు వడ్డెర సోదరులు అధిక సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## ఘనంగా 16 రోజుల పండుగ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 11)

మండలంలోని అనమనమూరు గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం నందు సోమవారం గుడి ప్రతిష్ట కార్యక్రమం అనంతరం 16 రోజుల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పాలాభిషేకం వంటి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు జంపు హరిబాబు దంపతులు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 11)

ఉలవపాడు ప్రాజెక్ట్ పరిధిలోని గుడ్లూరు మండలం గుడ్లూరు 2 సచివాలయంలో సిడిపిఓ డి మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం కిశోర వికాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క కిషోరి బాలిక, బాలురు సాధికారత సాధించి దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బడికి మానివేతని తగ్గించాలని నేటి బాలలే రేపటి పౌరులుగా నిలబడాలని వారికి 11 నుండి 18 సంవత్సరాలలో వచ్చే మార్పులు, స్వీయ అవగాహన మరియు స్వీయ విలువలను గౌరవిస్తూ అందరూ చక్కగా చదువుతూ నిర్ణయం తీసుకోవడంలో ఆలోచించడం వంటివి చేస్తూ దేశ పౌరులుగా ఉండాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పిఎస్, వెల్ఫేర్, ఆశ, ఏఎన్ఎమ్స్, ఎంఎస్కేలు, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 74 ఫిర్యాదులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 11)


ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించాలనే లక్ష్యంతో "మీకోసం" కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా పోలీసులు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు 74 ఫిర్యాదులు అందాయి. ప్రజా ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం అందించాలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి శ్రీధర్, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ సమస్యలకు సంబంధించిన వ్రాతపూర్వక అర్జీలను పోలీస్ అధికారులకు సమర్పించారు. వారు తమ సమస్యలను వివరంగా తెలియజేశారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి, వాటిని త్వరితగతిన పరిష్కారిస్తామని భరోసా కల్పించారు. అలాగే అందిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపించి, చట్టం ప్రకారం వేగంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కందుకూరు సీఐ షేక్ అన్వర్ భాషా, సింగరాయకొండ సీఐ శ్రీహరి, అద్దంకి అర్బన్ సీఐ సుబ్బరాజు, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసింది మనమే.... చేయబోయేది మనమే

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మే 11)

అభివృద్ధి చేసింది మనమే....అభివృద్ధి చేయబోయేది మనమే అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలిగండ్ల, మునగపాడు, బస్వాపురం, వద్దిమడుగు, ఇరసల గుండం, పెదారికట్ల గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గ్రామ కమిటీలు, బూత్ కమిటీలతో సమావేశం అయ్యారు. వారితో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాలలో అయినా, పట్టణాల్లోనైనా అభివృద్ధి జరిగిందని, తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని పక్కనపెట్టి అరాచకాలు చేసిందన్నారు. ఇప్పటికే మార్కాపురం జిల్లా ప్రకటించామని, త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ మండలంలో ఇప్పటికే రూ.2 వేల కోట్లతో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంటును నెలకొల్పుతున్నామని, తద్వారా వేల మంది లబ్ధి పొందుతారని అన్నారు. మన ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధిని గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు ప్రజల్లోకి వెళ్లి ప్రతి ఒక్కరికి వివరించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ సమావేశాలలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ (బూన్), మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెలిగొండ స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, భాషాపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









# పీజీఆర్ఎస్‌కు రెండు అర్జీలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 11)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను వేగంగా పరిష్కరిస్తున్నట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు అన్నారు. సోమవారం మండల రెవిన్యూ కార్యాలయంలో మండల అధికారుల సమక్షంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి రొండు అర్జీలను స్వీకరించినట్లు తహశీల్దార్ జె ప్రభాకరరావు అన్నారు. సర్వే నిమిత్తం అవి ధాఖలు అయ్యనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం

### వాసవి క్లబ్ వనిత వారిచే మజ్జిగ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 11)

మండలంలోని చిన్నగంజాం శాఖా గ్రంధాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంధాపాలకుడు అలహరి లక్ష్మీ మోహన నరశింహాచార్యులు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వై రామాంజనేయులు యోగా, ఉప్పుగుండూరు రోజు స్టడీ సర్కిల్ డైరెక్టర్, సామాజిక కార్యకర్త శామ్యూల్ టేబుల్స్‌లో లాజికల్ సిస్టం గా నేర్చుకునే విధానం పై విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చిన్నగంజాం వాసవి క్లబ్ వనిత వారిచే విద్యార్థులకు వేసవిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గ్రంథాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ గెల్లి ఉమామహేశ్వరి, సెక్రెటరీ భయ్యా సునీత, రీజియన్ చైర్మన్ పొట్టి శైలజలు పాల్గొని మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ పొట్టి శైలజ మాట్లాడుతూ వాసవి క్లబ్ వనిత వారిచే ప్రతి సంవత్సరం పలు సేవ కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు పుస్తక పంపిణీ కూడా ప్రతి సంవత్సరం గ్రంధాలయం నందు నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు మోహన్ లక్ష్మీనరసింహచార్యులు, రిసోర్స్ పర్సన్లు రాజు బంగారు పాలెం హైస్కూలు ఇంచార్జ్ హెచ్ఎం ఆర్ఎస్‌విపి రాజు, పి శ్రీనివాసరావు, వై రామాంజనేయులు యోగా, ఉప్పుగుండూరు రోజు స్టడీ సర్కిల్ డైరెక్టర్ శామ్యూల్, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ గెల్లి ఉమామహేశ్వరి, సెక్రెటరీ భయ్యా సునీత, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com